


సూర్య
www.suryaa.com
ప్రజ్ఞ
suryaapragna71@gmail.com
బుధవారం 14 ఆగస్టు 2024
పేజీలు 8




# భారత స్వాతంత్ర్యోద్యమం

## ★ DSC/TET ENGLISH Practice Questions ★









TGPSC GROUP-1 (Mains) Exam October 2024

# తెలంగాణా మూవ్‌మెంట్ & స్టేట్ ఫార్మేషన్

**టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 మెయిన్స్ ః అక్టోబరు 2024**
**పేపర్ ః తెలంగాణ మూవ్‌మెంట్ & స్టేట్ ఫార్మేషన్**

**పార్ట్ - 1 ః ద ఐడియా ఆఫ్ తెలంగాణ (1948-1970)**

**35 ముఖ్యమైన ప్రశ్నలు ః**

1. సామాజిక, సాంస్కృతిక, భౌగోళిక నేపథ్యాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణా వైభిన్యతను వివరించుము?
2. హైదరాబాద్ ఆధునికీకరణ కొరకు సాలార్‌జంగ్ చేసిన ప్రయత్నాలను వర్ణించుము.
3. విద్రోహం, విలీనం, విమోచనం అన్న భావాలను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ విముక్తికై జరిగిన ఆపరేషన్ పోలోని అంచనా వేయుము.
4. 1952 ముల్కీ ఉద్యమానికి కారణాలు రాసి, దాని గమనశీలతను సమీక్షించుము.
5. మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రాల కమిషన్ ఫజులాలి రికమెండేషన్‌లను ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు ఫజులాలీ కమిషన్ రికమెండేషన్‌ల ప్రకారం జరిగిందని నీవు భావింతువా? నీ అభిప్రాయాన్ని జోడించుము.
6. చిన్న రాష్ట్రాలు అనే భావనపై డా. బి.ఆర్. అంబేద్కర్ సునిశిత దృష్టిని స్పష్టంగా వివరించండి.
7. 1956ః పెద్ద మనుషుల ఒప్పందంపై చేసిన సంతకాల సిరా చుక్కలు ఆరకముందే ఇది ఉల్లంఘించబడినది" నీఅభిప్రాయాన్ని స్థిరీకరించుము.
8. 1970 తరువాత తెలంగాణా వ్యవసాయ, నీటి పారుదల, విద్యుత్, విద్య, ఉపాధిలపై ఆంధ్రా వలస వాద ప్రభావాన్ని అంచనా వేయుము.
9. 1969 భారీ తెలంగాణా ఉద్యమానికి ఉద్యోగుల సర్వీసు నిబంధనల ఉల్లంఘున ఒక కారణం అని నీవు భావింతువా? వివరణ ఇమ్ము?
10. 1969 జైతెలంగాణా ఉద్యమంలో విద్యార్థుల, ఉద్యోగుల, కవుల, కళాకారుల పాత్రను తెలుపుము.
11. తెలంగాణా ఏర్పాటు ఉద్యమంలో తెలంగాణా ప్రజా సమితి చేసిన పోరాటాలను ఉదాహరణలతో సహా వివరించండి.
12. 1969 తెలంగాణా ఉద్యమాన్ని అష్టసూత్రాల పథకం సంతృప్తి పరచగలిగినదా? ఈ నేపథ్యంలో అష్టసూత్రాలను వివరిస్తూ, ఉల్లంఘునలను తెలపండి.

**పార్ట్ - 2 (మొబలైజేషన్ ఫేజ్ - 1971-1990)**

13. 371-డి అంటే ఏమిటి? ఇది తెలంగాణా ప్రయోజనాలకు ఏ విధంగా ఉపయోగపడింది? జయభారత్ రెడ్డి కమిషన్ సిఫార్సులను తెలపండి?
14. 1985ఎన్‌టిఆర్ కాలంనాటి 610 జి.ఓ. అమలును సమీక్షించుము. ఇది పూర్తిగా ఉల్లంఘించ బడినదా? నీ అభిప్రాయాన్ని జోడించుము.
15. నక్సల్ ఉద్యమం గమ్మం-గమనానికి కారణాలను రాస్తూ ఉదాహరణనిమ్ము.
16. తెలంగాణాలో జరిగిన భూస్వామ్య వ్యతిరేక ప్రజా ఉద్యమాలను స్పష్టీకరించండి. ఇందులో భాగంగా 'జగిత్యాల రైతు జైత్రయాత్ర'ను ఉదహరించుము.
17. తెలంగాణాలో జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాలలో రైతు కూలీ సంఘాల పాత్రను అంచనా వేయుము.

## 35 ముఖ్యమైన ప్రశ్నలు




18. జల్-జంగల్-జమీన్ (లేదా) మావనాటే మావరాజ్ పోరాటాలు ఆర్థిక పోరాటాలా? (లేదా) ఆత్మగౌరవ పోరాటాలా? సమీక్షించండి.
19. 1980 ప్రాంతంలో ప్రాంతీయ పార్టీల పుట్టుకతో తెలంగాణాలోమారిన రాజకీయ-ఆర్థిక-సామాజిక -సాంస్కృతిక ముఖ చిత్రాన్ని తెలుపుము.
20. 1980 ప్రాంతంలో ప్రాంతీయ పార్టీల పుట్టుకతో తెలంగాణాలో పెరిగిన ఆంధ్రా ఆధిపత్యంలో భాగంగా, తెలంగాణా ప్రజల ఆత్మగౌరవాన్ని మరియు భాషపై జరిగిన భావ ప్రచార దాడిని నీవు ఎలా? అర్థం చేసుకున్నావో తెలుపుము.
21. మాదిగ దండోరా, మరియు తుడుం దెబ్బ పోరాటాలు అట్టడుగు వర్గాల నుండి సమసమాజ స్థాయికి రావడానికి జరిగిన పోరాటాలు గా గుర్తించవచ్చునా? మీ అభిప్రాయాన్ని జోడించుము.
22. 1990 దశకంలో దేశవ్యాపితంగా సంభవించిన ఆర్థిక సంస్కరణల ప్రభావం వల్ల తెలంగాణా సమాజం ఎదుర్కొన్న సవాళ్ళను సహేతుకంగా వివరించుము.
23. 1990 దశకంలో దేశవ్యాపితంగా సంభవించిన అనేక మార్పుల వల్ల తెలంగాణా అస్థిత్వం ప్రమాదంలో పడినపుడు మేధావుల మరియు ఉద్యోగుల పాత్రను వర్ణించుము.

**పార్ట్ - 3 (టూవర్డ్స్ ఫార్మేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ః 1991-2014)**

24. తెలంగాణా ఉద్యమ పోరాటంలో భాగంగా తొలిదశలో ఏర్పడిన వివిధ సంస్థలు మరియు అవి చేసిన పోరాటాలు గుర్తించుము.
25. వరంగల్ డిక్లరేషన్‌లోని ప్రధాన సూత్రాలను విశదీకరించుము.
26. తెలంగాణా ఉద్యమంలో భాగంగా ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయపు విద్యార్థుల వీరోచిత పాత్రను వివరింపుము.
27. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకి (2001) దారితీసిన కారణాలను రాసి, దాని పోరాట పటిమను వర్ణించుము.
28. గిర్ గ్లాని కమిటి ఏర్పాటుకి దారి తీసిన కారణాలను రాస్తూ దానిలోని సూత్రాల ఉల్లంఘునను అంచనా వేయుము.
29. తెలంగాణా పొలిటికల్ జె.ఎ.సి. ఏర్పాటు ఆవశ్యకతకు కారణాలను రాసి, అది సాధించిన విజయాలను వివరించండి.
30. మలివిడత తెలంగాణా ఉద్యమంలో పాల్గొన్న బహుజన సంఘాలు మరియు వాటి పాత్రను రాయుము.
31. మలివిడత తెలంగాణా ఉద్యమం బహుళ జనుల ఉద్యమంగా (లేదా) ప్రజా ఉద్యమంగా, ఏ విధంగా మార్పు చెందినదో పరిశీలింపుము.
32. మలివిడత తెలంగాణా ఉద్యమంలో భాగంగా జస్టిస్ శ్రీ కృష్ణ కమిటి నిర్మాణం మరియు రికమెండేషన్‌లను వర్ణించుము.
33. తెలంగాణా ఏర్పాటులో భాగంగా రాజ్యాంగ పరమయిన ప్రక్రియ లేదా పార్లమెంటరీ ప్రక్రియలోని వివిధ దశలను రాయండి.
34. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని ప్రధానాంశాలను వివరించండి.
35. తెలంగాణా రాష్ట్ర తొలి ఎన్నికల అనంతరం టి.ఆర్.ఎస్. పాలనా సంస్కరణలను వివరించుము.

గమనిక ః ఈ ప్రశ్నలకు జవాబులను క్షుణ్ణంగా చదివి సూటిగా, స్పష్టంగా రాయండి.

బెస్ట్ ఆఫ్ లక్



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. తరంగ్ శక్తి 2024 త్రివిధ దళాల యుద్ధ విన్యాసాలలో భారత వైమానిక దళం తో పాటు ఏ దేశానికి చెందిన యుద్ధ విమానాలు ,బలగాలు విన్యాసాల్లో భాగ స్వామ్యం అవుతున్నాయి ?**

1. ఫ్రాన్స్ ,ఆస్ట్రేలియా ,బంగ్లాదేశ్
2. జర్మనీ ,గ్రీస్ , స్పెయిన్ ,
3. యూఎఈ ,అమెరికా ,సింగపూర్
4. పైవన్నీ సరైనవి

**2. ఈ క్రింది వాటిని జతపరచండి ?**

తరంగ్ శక్తి 2024 లో పాల్గొన యుద్ధ విమానాలు దేశాలు జాబితా

| యుద్ధ విమానాలు | దేశాలు |
|---|---|
| 1. ఎఫ్ -18 | ఎ . అమెరికా |
| 2. ఎ -10 | బి . ఆస్ట్రేలియా |
| 3. జాగ్వార్ | సి. ఫ్రాన్స్ |
| 4. రాఫెల్ | డి . భారత్ |

1. 1. ఎ 2. బి 3. సి 4. డి
2. 1. బి 2. ఎ 3. డి 4. సి
3. 1. డి 2. బి 3. సి 4. ఎ
4. 1. బి 2. ఎ 3. సి 4. డి

**3. భారతదేశం 32వ అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థిక వేత్తల సదస్సును న్యూఢిల్లీలోని పూసా ఇన్‌స్టిట్యూట్‌లో 66 సంవత్సరాల తర్వాత ఎన్ని రోజులు పాటు నిర్వహించారు ?**

1. 2024 ఆగస్టు 2 నుండి 7 వరకు
2. 2024 ఆగష్టు 1 నుండి 6 వరకు
3. 2024 జులై 30 నుండి ఆగస్టు 5 వరకు
4. 2024 జులై 30 నుండి ఆగస్టు 4 వరకు

**4. తరంగ్ శక్తి 2024 కు సంబంధించి సరైన అంశాలు**

1. భారతదేశం 'తరంగ్ శక్తి' అతిపెద్ద అంతర్జాతీయ వైమానిక విన్యాసాన్ని రెండు దశల్లో నిర్వహిస్తుంది:
2. తమిళనాడులో మొదటి దశలో ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్ మరియు UK ఉన్నాయి.
3. రాజస్థాన్‌లో రెండవ దశలో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, గ్రీస్, సింగపూర్,UAE ,USA ఉన్నాయి.
4. పైవన్నీ సరైనవి

**5. ఇటీవల వార్తల్లో కనిపించిన "ఝుమూర్" సంప్రదాయ నృత్యం ఏ రాష్ట్రంలో ప్రదర్శించ బడుతుంది?**

1. నాగాలాండ్ 2. సిక్కిం
3. అస్సాం 4. మణిపూర్

**6. 'ట్రావెల్ & టూరిజం డెవలప్‌మెంట్ ఇండెక్స్ 2024'లో భారతదేశం ర్యాంక్ ఎంత?**

1. 36వ 2. 37వ 3. 38వ 4. 39వ

**7. ఇటీవల, ఏ సంస్థ ఐక్యరాజ్యసమితి ఆర్థిక మరియు సామాజిక మండలి (UNESCO )నుండి విశిష్ట ప్రత్యేక సంప్రదింపుల హోదాను పొందింది?**

1. IIT కాన్పూర్ 2. KIIT DU
3. BITS 4. IIT ఢిల్లీ

**8. ఇటీవల వార్తల్లో కనిపించిన 'గ్లియోబ్లాస్టోమా' అంటే ఏమిటి?**

1. ఒక రకమైన మెదడు లేదా వెన్నుపాము క్యాన్సర్
2. ఒక రకమైన గుండె జబ్బులు
3. ఒక రకమైన ఊపిరితిత్తుల క్యాన్సర్
4. ఒక రకమైన చర్మ క్యాన్సర్

**9. ఇటీవల మరణించిన యామినీ కృష్ణమూర్తి ఏ రంగానికి సంబంధించినవారు?**

1. బాక్సింగ్ 2. జర్నలిజం
3. శాస్త్రీయ నృత్యం 4. శాస్త్రవేత్త

**10. రైతుల నుండి అన్ని పంటలను MSPకి కొనుగోలు చేసిన భారతదేశంలో ఇటీవల ఏ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది?**

1. హర్యానా 2. పంజాబ్
3. ఉత్తర ప్రదేశ్ 4. బీహార్

**11. ఇటీవల, భారతదేశం ఏ నగరంలో "14వ భారత్-వియత్నాం డిఫెన్స్ పాలసీ డైలాగ్"ని నిర్వహించింది?**

1. చెన్నై 2. హైదరాబాద్
3. న్యూఢిల్లీ 4. బెంగళూరు

**జవాబులు :**

1)4 2)2 3)1 4)4 5)3 6)4
7)2 8)1 9)3
10)1 11)3



N.Jagadeesh,
Content Writer
V. J. Study Circle




# భారత స్వాతంత్ర్యోద్యమం

**1857 తిరుగుబాటు తరువాత బ్రిటీషువారు తమను దోపిడీ చేస్తున్నారని, పరాయి పాలన నుంచి బయటపడాలనే భావన భారతీయులలో మొదలైంది. అదే క్రమేణ జాతీయోద్యమంగా మారింది. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావంతో ప్రజల ఆశయ సాధనకు నూతన వేదిక ఏర్పాటైంది. ఎందరో మహనీయుల త్యాగ ఫలంగా స్వాతంత్ర్య సాధన సాధ్యమైంది. ఈ సంఘటనలను సంక్షిప్తంగా తెలుసుకుందాం...**

భారత స్వాతంత్ర్యోద్యమాన్ని మూడు ప్రధాన ఘట్టాలుగా వర్గీకరించారు. అవి

1. మితవాద జాతీయోద్యమం (1885 - 1905)
2. అతివాద జాతీయోద్యమం (1905 - 1919)
3. గాంధీయుగం (1920 - 1947)

**మితవాద యుగం**

1885 - 1905 మధ్యకాలాన్ని మితవాద యుగంగా పేర్కొన్నారు. ఈ దశలో కీలక పాత్ర వహించిన జాతీయ నాయకులలో దాదాబాయ్ నౌరోజీ (1825-1917), గోపాలకృష్ణ గోఖలే(1866-1915), సురేంద్రనాథ్ బెనర్జీ (1844- 1906), మహదేవ గోవింద రనడే (1842-1901) మొదలైనవారు ముఖ్యులు.

ఈ కాలంలో ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన (Prayer, Petition,Protest) మొదలైన పద్ధతుల ద్వారా బ్రిటిష్ వారి విధానాలను వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకుల పద్ధతినే మితవాదం అని అంటారు. మితవాదం శాంతియుత, రాజ్యాంగబద్ధమైన పోరాటాన్ని సమర్థించింది. మనదేశానికి స్వాతంత్ర్యం కావాలని కోరలేదు. దేశక్షేమం దృష్టిలో పెట్టుకొని రాజకీయ, సాంఘిక, ఆర్థిక, పరిపాలన సంస్కరణలు ప్రవేశపెట్టమని మాత్రం బ్రిటిష్ వారిని కోరారు. మొదటిసారిగా ప్రజలలో జాతీయ భావాన్ని పెంపొందించి వారిలో దేశభక్తి భావాన్ని కలిగించారు. బ్రిటిష్ సామ్రాజ్య దోపిడీ విధానాలను ప్రజలకు తెలియచేశారు.

**అతివాద యుగం**

1905 - 1919 మధ్యకాలాన్ని అతివాదయుగంగా పేర్కొన్నారు. ఈ దశలో కీలకపాత్ర వహించిన జాతీయ నాయకులలో 'పంజాబ్ సింహం'గా పేరొందిన లాలాలజపతిరాయ్ (1865-1928), బాల గంగాధర్ తిలక్ (1856-1920), బిపిన్ చంద్రపాల్ (1858- 1932), అరవింద ఘోష్ (1872-1950) మొదలైనవారు ముఖ్యులు. వీరినే లాల్, బాల్, పాల్ అని అనేవారు.

మితవాద నాయకుల్లో ఒకరైన దాదాబాద్ నౌరోజీ 'పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా' (1901)లో రూపొందించిన డ్రెయిన్ సిద్ధాంతం దేశభక్తులను తీవ్రంగా ఆకర్షించింది. ప్రజల నిరాశ, నిస్పృహలే అతివాద ఉద్యమానికి దారితీశాయి. అతివాద జాతీయవాదం వృద్ధి చెందడానికి బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ఆరంభమైన వందేమాతర ఉద్యమం ఒక ముఖ్య కారణమయింది. అతివాదులు ఉద్యమంలో మొదటిమెట్టుగా విదేశీ వస్తువులను బహిష్కరించాలని, స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించాలని, దాని వలన స్వదేశీ పరిశ్రమలు, చేతివృత్తులు అభివృద్ధి చెంది ప్రజల జీవన స్థితి మెరుగుపడుతుందని బోధించారు. స్వదేశీ విద్యాసంస్థలు నెలకొల్పటం, నిర్వహించటం, స్థానిక భాషల్లో విద్యాబోధన, విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడం, ప్రాచీన భారతీయ సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడం, సాంకేతిక శిక్షణకు ప్రాముఖ్యత ఇవ్వటం మొదలైనవి జాతీయ విద్యావిధానంలోని అంశాలు.

అతివాద నాయకులు తమ పోరాటంలో కొన్ని గణనీయమైన విజయాలు సాధించారు. లార్డ్ కర్జన్ ప్రవేశపెట్టిన బెంగాల్ విభజన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ ఆరంభమైన వందేమాతర ఉద్యమం తొలి ప్రజా ఉద్యమంగా మారి దేశవాసుల్లో జాతీయతా భావాన్ని పటిష్ఠంచేసింది. వీరు ఉద్రేకపూరితమైన వ్యాసాలతో ప్రజలను చైతన్యవంతులను చేసి బ్రిటిష్ వారి కుటిల రాజనీతిని, ఆర్థిక నీతిని ప్రజలకు స్పష్టం చేశారు. స్వదేశీ, స్వరాజ్య, విదేశీ వస్తు బహిష్కరణ అనే అంశాలు అతివాదుల స్వయంకృషి ఫలితంగా ప్రజలను తీవ్రంగా ఆకర్షించాయి. అతివాద జాతీయ నాయకుల ఒత్తిడి ఫలితంగా బెంగాల్ విభజనను రద్దు చేశారు.1916 ఏప్రిల్‌లో బాలగంగాధర తిలక్, సెప్టెంబర్‌లో అనిబిసెంట్ హోమ్‌రూల్ లీగ్‌లను ఏర్పాటు చేసి స్వపరిపాలన ఉద్యమానికి నాంది పలికారు.

**విప్లవ వీరులు (తీవ్రవాదులు)**

మితవాదుల రాజ్యాంగబద్ధ ఆందోళన, అతివాదుల పరిమిత స్వాతంత్ర్య పోరాటాల పట్ల నమ్మకంలేని యువకులు విప్లవ మార్గంలో బ్రిటిష్ వారితో పోరాటానికి దిగారు. వీరిలో ఖుదీరాంబోస్, భుపేంద్రదత్తా, సూర్యసేన్, సావర్కర్ సోదరులు, అజిత్‌సింగ్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ అజాద్ వంటివారు ముఖ్యులు. వీరు భారతదేశంలోనే కాక విదేశాలలో కూడా రహస్య సంఘాలను నెలకొల్పి వార్తాపత్రికలు, కరపత్రాల ద్వారా తమ భావాలను వ్యాప్తి చేశారు. 1928లో భగత్‌సింగ్, చంద్రశేఖర్ అజాద్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌లు శాండర్స్ అనే పోలీస్ అధికారిని హత్య చేశారు. భగత్‌సింగ్ కేంద్ర శాసనసభపై బాంబులు విసిరాడు. వీరి ఉద్యమం కేవలం కొన్ని వర్గాలకే పరిమితం కావడం సరైన ప్రణాళిక, నాయకత్వం లేకపోవడంతో పెద్దగా ఫలితాలను సాధించలేదు. బ్రిటిష్ ప్రభుత్వం వీరి తిరుగుబాటును తేలికగా అణచివేసింది. అయితే దేశంకోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన వీరి త్యాగనిరతి సామాన్యప్రజలలో స్వాతంత్ర్యేచ్ఛను రగిలించడంతో పాటు దేశభక్తిని మేల్కొల్పింది.

**అజాద్ హింద్‌ఫౌజ్ (ఇండియన్ నేషనల్ ఆర్మీ)**

భారత స్వాతంత్ర్యోద్యమంలో సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలోని అజాద్ హిందుఫౌజ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. గాంధేయవాదం పట్ల నమ్మకంలేని సుభాష్ చంద్రబోస్ ప్రత్యక్ష పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మాడు. అందుకోసం కలకత్తా నుంచి మారువేషంలో జర్మనీ చేరాడు. అజాద్ హింద్‌ఫౌజ్‌ను పటిష్ఠం చేసి జపాన్ సహకారంతో బ్రిటీష్ వారిపై ప్రత్యక్ష పోరాటం చేశాడు. భారత్ - బర్మా సరిహద్దులో బ్రిటిష్ సేనపై తొలుత విజయం సాధించినప్పటికీ రెండవ ప్రపంచయుద్ధంలో జపాన్ లొంగిపోవడంతో యుద్ధాన్ని మధ్యలోనే విరమించాల్సి వచ్చింది. తరువాత విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించినట్లు భావిస్తున్నారు.

**గాంధీ యుగం**

1919లో గాంధీ భారతదేశ రాజకీయ రంగంలో అడుగుపెట్టడంతో స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో నూతన యుగం, గాంధీయుగం ప్రారంభమైంది. జాతిపితగా, అహింసావాదిగా, సత్యాగ్రహిగా, మానవతావాదిగా, హరిజనోద్ధారకుడిగా, దీనజనబాంధవుడిగా పేరు ప్రఖ్యాతులు పొందిన మహాత్ముడు శాంతియుత మార్గంలో స్వరాజ్యాన్ని సంపాదించి ప్రపంచ చరిత్రలో ఒక విశిష్ట స్థానాన్ని పొందాడు.

భారతదేశంలో డిగ్రీ పూర్తిచేసిన గాంధీ లండన్‌లో లా డిగ్రీ పొందారు. 1893లో ఒక కంపెనీ తరఫున దక్షిణాఫ్రికా వెళ్లిన ఆయన అక్కడ ఆసియావాసుల సమస్యల గురించి ప్రభుత్వంపై అహింసాయుత ఉద్యమం నడిపి ప్రపంచానికి పరిచయమయ్యారు. గోఖలే పిలుపు మేరకు 1915లో భారతదేశానికి వచ్చి కాంగ్రెస్‌లో చేరారు. సామాన్య కార్యకర్తగా అడుగుపెట్టిన గాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. భగవద్గీత, రామాయణం, బుద్ధుని బోధనలు, క్రీస్తు శాంతి సందేశం, ఖురాన్, రస్కిన్, టాల్‌స్టాయ్‌ల ప్రభావం గాంధీపై ఎక్కువగా ఉండేది. ఆయన 'My Experiments with Truth' అనే ఆత్మకథను రచించారు.

భారతదేశ చరిత్రలో గాంధీజీ సత్యాగ్రహ ఆయుధంతో నడిపిన తొలి ఉద్యమం చంపారన్ నీలిమందు రైతుల ఉద్యమం. తరువాత ఖేడా రైతుల సత్యాగ్రహం, అహ్మదాబాద్ నూలు మిల్లు సమస్య పరిష్కారం ఆయనకు పేరు తెచ్చాయి.

**జలియన్‌వాలాబాగ్ ఘటన :** పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ పట్టణంలో జలియన్‌వాలాబాగ్‌లో ఏప్రిల్ 13, 1919న జరిగిన క్రూరమైన, హింసాత్మక సంఘటన భారత స్వాతంత్ర్యోద్యమానికి నూతన మలుపునిచ్చింది.




జలియన్‌వాలాబాగ్‌లో ఏర్పాటయిన శాంతియుత బహిరంగసభ సమావేశానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆ సమావేశంలో నిర్దాక్షిణ్యంగా అమాయక ప్రజలపై కాల్పులు జరిపించారు. చాలామంది ప్రాణాలు వదిలారు. వందలమంది గాయపడ్డారు.

**సహాయ నిరాకరణ ఉద్యమం**

భారతదేశంలో అడుగుపెట్టిన తర్వాత గాంధీ బ్రిటిష్ వారి విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన తొలి గొప్ప ఉద్యమం సహాయనిరాకరణోద్యమం. ఈ ఉద్యమం ఆగస్ట్ 1, 1920 నుంచి ఫిబ్రవరి 12, 1922వరకు కొనసాగింది. ఉద్యమకాలంలో రాజకీయంగా ప్రజలు మేల్కొన్నారు. స్వరాజ్యం తమ జన్మహక్కుఅని, దానిని సంపాదించడం తమ కర్తవ్యమని అది లభించేవరకు తమ ప్రయత్నాలను విరమించరాదని గ్రహించారు. పోలీసులన్నా, ప్రభుత్వమన్నా, శిక్షలన్నా, జైళ్లన్నా భయంపోయింది. సహాయ నిరాకరణోద్యమం సందర్భంగా ఈ కింది కార్యక్రమాలను చేపట్టారు.

- ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను బహిష్కరించారు.
- విదేశీ వస్తు బహిష్కరణ
- బిరుదులు, గౌరవ పదవులు త్యజించడం.
- జాతీయ పాఠశాలలు, కళాశాలలు స్థాపించడం.
- స్వదేశీ దుస్తులను, వస్తువులను ప్రోత్సహించడం.
- హిందూ, ముస్లింల మధ్య ఐక్యత పెంపొందించడం.

**చౌరీచౌరా సంఘటన**

ఫిబ్రవరి 5, 1922న ఉత్తరప్రదేశ్‌లోని చౌరీచౌరా గ్రామంలో కోపోద్రిక్తులైన ప్రజలు రోడ్డు పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్‌ను, 21మంది పోలీసులను బంధించి స్టేషన్‌కు నిప్పంటించారు. ఉద్యమం హింసాత్మకంగా మారడంతో గాంధీజీ సలహా మేరకు 1922 ఫిబ్రవరి 12నుండి ఉద్యమం నిలిపేశారు. మార్చి 13న గాంధీజీని అరెస్ట్ చేసి 6 సంవత్సరాలు జైలుశిక్ష విధించారు. సహాయనిరాకరణోద్యమం ఫలితంగా మొట్టమొదటిసారిగా సమాజంలోని అన్ని వర్గాల వారు (రైతులు, కూలీలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్త్రీలు, వ్యాపారులు) స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. జాతీయోద్యమ భావన మారుమూల ప్రాంతాలకు సైతం వ్యాపించింది. హిందూ, ముస్లిం ఐక్యత ఈ ఉద్యమంలో ప్రధానాంశం.

**శాసనోల్లంఘన ఉద్యమం**

1929 లాహోర్ సమావేశంలో 'సంపూర్ణ స్వరాజ్యం' కాంగ్రెస్ లక్ష్యంగా తీర్మానించగా, డిసెంబర్ 31న త్రివర్ణ పతాకాన్ని జాతీయజెండాగా ఎగురవేశారు. 1930 జనవరి 26న దేశవ్యాప్తంగా ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

**దండి (ఉప్పు) సత్యాగ్రహం**

ప్రభుత్వం ఉప్పు తయారుచేయడం నేరంగా ప్రకటించి ఉప్పుపై పన్ను రెట్టింపు చేసింది. ఈ నిబంధనకు వ్యతిరేకంగా గాంధీ ఉప్పు చట్టాలను ధిక్కరించారు. దండి అనేది గుజరాత్‌లో సముద్రతీరంలో గల గ్రామం. శాసనోల్లంఘన ఉద్యమ ప్రథమ కార్యక్రమంగా 78మంది సత్యాగ్రహులతో సబర్మతీ ఆశ్రమం నుండి 1920 మార్చి 12వ తేదీన కాలినడకన దండి గ్రామం చేరుకున్నారు గాంధీజీ. దారిపొడవునా ప్రజలు గాంధీజీ బృందానికి స్వాగతం పలికారు. ప్రజల్లో ఉవ్వెత్తున ఎగసిన దేశభక్తి జ్వాలలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని కలవరపరచాయి.

**గాంధీ-ఇర్విన్ ఒప్పందం** :1931 మార్చిలో మహాత్మా గాంధీకి నాటి బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఇర్విన్‌కు మధ్య జరిగిన ఒప్పందమే గాంధీ-ఇర్విన్ ఒప్పందం. ఫలితంగా శాసనోల్లంఘన ఉద్యమాన్ని కాంగ్రెస్ విరమించుకుంది.

**క్రిప్స్ రాయబారం** : రెండవ ప్రపంచయుద్ధంలో మిత్రపక్షాలు బాగా నష్టపోయాయి. భారతదేశ ప్రజల, నాయకుల సహకారం తమకు అవసరమని భావించిన బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలతో సర్‌స్టాఫర్డ్ క్రిప్స్‌ను రాయబారిగా పంపింది. దీని ప్రకారం బ్రిటిష్ పభుత్వానికి అండగా నిలబడితే యుద్ధానంతరం భారతదేశానికి అధినివేశ ప్రతిపత్తిని కల్పిస్తారు. ఈ ప్రతిపాదనలను గాంధీతోపాటు నాయకులందరూ తిరస్కరించారు. 'దివాలా తీస్తున్న బ్యాంకుకు ముందు తేదీ వేసిన చెక్కు'లాంటివని క్రిప్స్ ప్రతిపాదనను గాంధీ విమర్శించారు.

**క్విట్ ఇండియా ఉద్యమం**

భారత స్వాతంత్ర్య సమరంలో చివరి ఘట్టం 'క్విట్ ఇండియా' ఉద్యమం. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1942 ఆగస్ట్‌లో బొంబాయిలో సమావేశమై భారతదేశం నుండి బ్రిటిష్ వారు తక్షణం వైదొలగాలని, అందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చింది. గాంధీజీ 'Do or Die' అని ప్రకటించారు. దీనినే 'క్విట్ ఇండియా ఉద్యమం' అంటారు. ఉద్యమం ప్రారంభించాలనే ప్రకటన వెలువగానే గాంధీజీని, ఇతర నాయకులను అరెస్ట్ చేయడంతో కోపోద్రిక్తులైన ప్రజలు ప్రభుత్వ ఆఫీసులపై, ఆస్తులపై విధ్వంసం సృష్టించారు. ఉద్యమం హింసాయుతంగా సాగటంతో ఏమీ సాధించకుండానే చల్లారిపోయింది.

తిరుగుబాటును అణచివేయడంలో బ్రిటిష్‌వారు సఫలమైనప్పటికీ తాము ఎక్కువకాలం భారతదేశాన్ని పరిపాలించలేమనే సంగతి అర్థమయింది. మౌంట్ బాటన్ ప్రణాళిక ప్రకారం 1947లో భారతదేశం, పాకిస్తాన్‌లకు స్వాతంత్ర్య తీర్మానం చేస్తూ ఒక ప్రణాళిక సిద్ధమైంది. దీని ప్రకారం 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం లభించింది.

**ఈ విధంగా ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగా మనం నేడు స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నాం. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆ మహనీయులందరికీ నివాళులర్పిద్దాం.**

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. The students gave no answer. (No- ?)**
1. Qualitative adjective.
2. Numerical adjective.
3. Quantitiave adjective.
4. Distributive adjective.

**2. The king saw a bearded man running towards them. (running - ?)**
1. Verbal Noun.
2. Present Participle - Verb.
3. Gerund.
4. Present Participle - Adjective.

**3. Choose the sentence in which the word "like" has been used as a noun?**
1. Children like sweets.
2. He climbs like a monkey.
3. I won't see his like again.
4. Bharath and his brother are very like.

**4. Choose the sentence in which 'near' has been used as an adjective.**
1. He lives near the station.
2. Most of my near relatives lives abroad.
3. He got nernous as the examinations neared.
4. I went near enough to see over it.

**5. Choose the sentence in which the word "right" has been used as an adjective?**
1. You are quite right.
2. Keep to the right.
3. Go right to the end of the road.
4. They were able to right the boat.

**6. Choose the sentence in which the word "round" has been used as a noun?**
1. The earth is round.
2. The boys ran round the tree.
3. We won the first round of the tennis cup.
4. The giri's eyes rounded with excitement.

**7. Choose the sentence in which the word "fast" has been used as an adverb?**
1. I don't take anything during the fast
2. Muslims fast during Ramzan.
3. I missed the fast train.
4. She speaks fast.

**8. Choose the sentence in which the word "next" has been used as a noun**
1. I shall see you next Friday.
2. What next ?
3. She was sitting next her?
4. He will tell you more about it in his next.

**9. Choose the sentence in which the word "light" has been used as a verb?**
1. Please light the candles on the birthday cake.
2. Open the window and let in the light.
3. The pan cakes are delicious and light.
4. Her son is the light of her life.

**10. We got back home late at night .................. we didn't go to sleep immediately.**
1. when 2. and
3. but 4. So

**11. Choose the sentence in which the word "little" has been used as an adverb?**
1. A little knowledge is dangerous.
2. Rishika eats very little.
3. There is little danger in going to that place.
4. All the above.

**12. Choose the sentence in which the word "more" has been used as an adverb?**
1. We want more men like him.
2. More of us are getting stressed out at work.




## Parts of Speech

3. You should talk less and work more.
4. Sri Leela is more beautiful than Samantha.

**13. Choose the sentence in which the word "only" has been used as an adjective**
1. Take what I have only let me go.
2. He was only foolish.
3. Only a Karthik writes such type of Question.
4. It was her only chance.

**14. Which of the following is not an interrogative pronoun?**
1. who 2. which
3. what 4. When

**15. Which of the following is not an interrogative adverb?**
1. Where 2. which
3. When 4. Why

**16. Which of the following is not used as an interrogative adjective?**
1. what 2. Whose
3. Whom 4. Which

**17. Which of the following interrogation word has been used to indicate possession?**
1. Whom 2. his
3. Our 4. Whose

**18. Which of the following is not used as a distributive pronoun?**
1. Each 2. Every
3. Either 4. Neither

**19. Which of the following word is used as a possessive adjective and a possessive pronoun?**
1. His 2. her
3. My 4. Your

**20. Choose the sentence with demonstrate pronoun?**
1. This mobile is mine.
2. This is my mobile.
3. It was not that book.
4. Such people are very dangerous.

**21. Choose the list with proper nouns?**
1. Ravi, Radha, Boy, Girl
2. Kurnool, Karthik, Venkey, Nandyal
3. Sunday, March, Town, Village
4. Table, Pen, Chain, Paper

**22. Select the list with common nouns.**
1. Chocolate, Man, Scale, City.
2. Town, City, Village, India.
3. Five-star, Dairy Milk, Bike, Scooty.
4. Book, Subject, Maths, Movies.

**23. They book(1) a book(2) for the book(3) bank.**
1. book -? 2. book - ?
3. book - ?
1. Verb, adjective, adjective
2. noun, adverb, adjective
3. Verb, noun, adjective
4. Verb, Adjective, Noun

**24. Select the list with collective nouns.**
1. Team, dozen, hard, army.
2. Cattle, Swarm, forest, mobile.
3. Spectators, team, bunch, fibre.
4. honey, batch, Squad, Colony.

**25. Select the list with material nouns**
1. Sand, Stone, Iron, bouquet.
2. Honey, Coffee, Zinc, Petrol.
3. Oil, Chicken, Mutton, Pen.
4. Milk, Ghee, Curd, Pen.

**26. Select the list with abstract nouns :**
1. Love, Hate, Jury, Anger.
2. Happy, Excitement, Love, Like.
3. Sad, Happy, Truth, Death.
4. Birth, death, duty, friendship.

**27. Select the list uncountable nouns :**
1. Bread, work, business, information.
2. Beauty, God, Pen, Paper.
3. Soap, Advice, Advise, Chalk.
4. Cloth, News, Work, Girls.

**28. Which of the following is not a singular noun?**
1. Crisis 2. Basis
3. Syllabi 4. Erratum

**29. Which of the following is not a plural noun?**
1. Data 2. Fungus
3. Phenomena 4. Axes

**30. Which of the following is NOT a noun forming suffix ?**
1. _ ness 2. _ess
3. _less 4. _tion.

**31. Which of the following is a noun forming suffix?**
1. _ing 2. _ment
3. _ove 4. _able

**32. The hands that rocks the cradle rules the world? (That -?)**
1. Demonstrate Pronoun.
2. Demonstrate adjective.
3. Relative Pronoun.
4. Subordinate Conjunction.

**33. Choose the sentence in which the word "WHO" has been used as a relative pronoun?**
1. I don't know who you are.
2. Who are you man?
3. They knew who had told about that.
4. I, who am living in ATP, work in ATP.

**34. Choose the sentence in which the word "THAT" has been used as a relative pronoun?**
1. It is so hard that it can't be lifted.
2. He said that he was weak.
3. The book that is pink in colour is english book.
4. We eat so that we may live.

**35. Choose the sentence with compound personal pronoun**
1. He convinced her himself.
2. He himself convinced her.
3. He convinced himself.
4. All the above.

**36. Which of the following word is used as a demonstrate pronoun, a demonstrate adjective and relative pronoun?**
1. This 2. These
3. That 4. Those

**ANSWERS**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2)2 | 3) 3 | 4)2 | 5)1 |
| 6)3 | 7)4 | 8)4 | 9)1 | 10)4 |
| 11)3 | 12)4 | 13)4 | 14)4 | 15)2 |
| 16)3 | 17)4 | 18)2 | 19)1 | 20) 2 |
| 21)2 | 22)1 | 23)3 | 24)1 | 25)2 |
| 26)4 | 27)1 | 28)3 | | |
| 29)2 | 30)3 | 31)2 | | |
| 32)3 | 33)4 | 34)3 | | |
| 35)3 | 36)3 | | | |



**Karthik Nitturu**
English Faculty
Anantapur

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

**గ్రూప్ ఆఫ్ సెవెన్ (జి-7)**

✧ జి-7 గా పిలవబడే గ్రూప్ ఆఫ్ సెవెన్ ప్రపంచంలోని 7 ప్రముఖ పారిశ్రామిక ప్రజాస్వామ్య దేశాల ప్రభావవంతమైన వేదిక.

✧ 1975లో ఫ్రాన్స్ నిర్వహించిన సమ్మిట్‌తో మొదట జి-6గా ప్రారంభం అయింది. ప్రారంభంలో సభ్యదేశాలు ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యుకె మరియు యుఎస్ఏ.

✧ 1976లో కెనడా చేరడంతో సమ్మిట్ గ్రూప్ ఆఫ్ సెవెన్‌గా ప్రసిద్ధి చెందింది. 1997లో రష్యా చేరడంతో జి-8గా మారింది.

✧ క్రిమియాను స్వాధీనం చేసుకోవడంపై అభ్యంతరాల కారణంగా 2014లో రష్యా జి-8నుండి బహిష్కరించబడింది మరియు 2017లో దాని శాశ్వత నిష్క్రమణను ప్రకటించింది.

✧ రష్యా అధికారికంగా జి-7లో చేరిన తర్వాత మొదటి జి-8 శిఖరాగ్ర సమావేశం 1997లో జరిగింది. మరియు ఫైనల్ సమావేశం 2013లో జరిగింది.

✧ 2014శిఖరాగ్ర సమావేశం రష్యాలో జరగాల్సి ఉండగా క్రిమియన్ వివాదం కారణంగా రష్యా లేకుండా జి-7 సమావేశం బెల్జియంలోని బ్రస్సెల్స్‌లో జరిగింది.

✧ గ్రూప్ ఆఫ్ ఎయిట్ అనేది 1997 నుండి 2014 వరకు క్రియాశీలంగా ఉన్న ఒక ఇంటర్ గవర్నమెంట్ పొలిటికల్ ఫోరమ్. ఇది ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, యుకె, యుఎస్ఏ, జపాన్, కెనడా, రష్యాతో కూడిన అత్యంత పారిశ్రామిక దేశాలను కలిగి ఉంది. 2014లో రష్యా బహిష్కరణ తర్వాత అది జి-7గా మారింది.

✧ జి-7, ఉగ్రవాదశక్తి, సంక్షోభాల వంటి ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి సమావేశమవుతుంది. ఇది క్రమంగా ప్రపంచ భద్రత, పర్యావరణ సవాళ్ళు మరియు ఇతర ముఖ్యమైన ప్రపంచ ఆందోళనలపై చర్చిస్తూ దాని పరిధిని విస్తరిస్తోంది.

**ప్రధాన లక్ష్యం :**

✧ సభ్యదేశాల మధ్య వాణిజ్యం, ఇంధన సహకారాలను ప్రోత్సహించడం.

✧ ఉగ్రవాదం, అంతర్జాతీయ సంక్షోభం, ప్రపంచ భద్రతపై దృష్టి సారించడం.

**జి-7 సదస్సులు :**

1. జి-7 మొదటి సదస్సు : 1975 పారిస్ (ఫ్రాన్స్ దేశం)
2. 47వ జి-7 సదస్సు : 2021, జూన్ 11-13, యునైటెడ్ కింగ్‌డమ్
3. 48వ జి-7 సదస్సు : 2022, జూన్ 6 నుండి 28, జర్మనీ
4. 49వ సదస్సు : 2023, మే 19-21, జపాన్
5. 50వ సదస్సు : 2024, జూన్ 13 నుండి 15, ఇటలీ.

✧ కెనడా చివరిసారిగా 2018లో జి-7 అధ్యక్ష పదవిని నిర్వహించింది. తదుపరి జి-7కి 2025లో ఆల్బెర్టాలోని కననాస్కిస్‌లో ఆతిథ్యం ఇవ్వనుంది. ఇటలీ వేదికగా జూన్ 13 నుండి జూన్ 15 తేదీల మధ్య జి-7 సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల ముగింపు సందర్భంగా జి-7 కూటమి, భారత్, మధ్య ఆసియా, యూరప్‌ను అనుసంధానించే కారిడార్‌కు పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నామని ప్రకటించింది.

**జి-7 ప్రాముఖ్యత :**

✧ ప్రపంచ నికర సంపదలో జి-7 దేశాల వాటా 60% గా ఉంది.

✧ ప్రపంచ జిడిపిలో 46% వాటాను ప్రపంచ జనాభాలో 10%గా ఉంది.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. జి-7 సభ్యులు ప్రపంచ నికర సంపదలో ఎంత శాతం వాటా కలిగి ఉన్నారు?**
ఎ. 40% బి. 50% సి. 60% డి. 64%
జవాబు : సి

**2. 50వ జి-7 శిఖరాగ్ర సదస్సు (జి-7 సమ్మిట్, 2024) కు ఆతిథ్యం ఇచ్చిన దేశం?**
ఎ. జర్మనీ బి. జపాన్
సి. యునైటెడ్ కింగ్‌డమ్ డి. ఇటలీ
జవాబు : డి

**3. ఫ్రాన్స్ వేదికగా 45వ జి-7 శిఖరాగ్ర సదస్సు (జి-7 సమ్మిట్, 2019) యొక్క థీమ్ ఈ క్రింది వానిలో......**
ఎ. ఆదాయం మరియు లింగ అసమానతలతో పోరాడడం & జీవ వైవిధ్యాన్ని రక్షించడం.
బి. ప్రజలకు కనెక్ట్ చేయడం మరియు భవిష్యత్తును నిర్మించడం
సి. వినూత్న భవిష్యత్తు కోసం ఆర్థిక వృద్ధి
డి. సుస్థిరత కోసం భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయడం
జవాబు : ఎ

**4. జనవరి 2022లో ఏ దేశం జి-7 ప్రెసిడెన్సీని ప్రారంభించింది?**




గ్రూప్ ఆఫ్ 7 (జి-7)

ఎ. ఫ్రాన్స్ బి. ఆస్ట్రియా
సి. నెదర్లాండ్స్ డి. జర్మనీ
జవాబు : డి

**5. జి-7 సమూహంలో ఏ సంవత్సరంలో కెనడా సభ్యత్వాన్ని పొందినది?**
ఎ. 1975 బి. 1976
సి. 1997 డి. 2014
జవాబు : బి

**6. గ్రూప్ ఆఫ్ సెవెన్ (జి-7) ఏ సంవత్సరంలో స్థాపించబడినది?**
ఎ. 1965 బి. 1970 సి. 1975 డి. 1976
జవాబు : సి

**7. క్రిమియాను స్వాధీనం చేసుకోవడంపై అభ్యంతరాల కారణంగా జి-7 సమూహం నుండి రష్యా ఏ సంవత్సరంలో బహిష్కరణకు గురైనది?**
ఎ. 2014 బి. 2015 సి. 2018 డి. 2019
జవాబు : ఎ

**యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యుఎన్ఐడిఓ)**

✧ యునిడో (యుఎన్ఐడిఓ) అనేది ఐక్యరాజ్య సమితి యొక్క ప్రత్యేక ఏజెన్సీ.

✧ ఇది నవంబర్ 17, 1966లో స్థాపించబడినది.

✧ ప్రధాన కార్యాలయం - వియన్నా (ఆస్ట్రియా)

✧ సభ్యదేశాలు : 18 ఆగష్టు, 2023 నాటికి 172 దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

✧ యునిడో నినాదం 'ఇన్నోవేషన్ ద్వారా పురోగతి'

✧ ప్రస్తుత డైరెక్టర్ జనరల్ : గెర్డ్ ముల్లర్, (జర్మనీ)

✧ భారతదేశం 1966 నుండి యునిడో వ్యవస్థాపక సభ్యదేశంగా ఉంది. మనదేశం యునిడో కార్యక్రమాలకు గ్రహీత మరియు సహకారి కూడా.

✧ యునిడో యొక్క సాధారణ బడ్జెట్‌కు భారత్ సహకరిస్తోంది. పారిశ్రామికాభివృద్ధి నిధికి వార్షిక స్వచ్ఛంద సహకారాన్ని అందిస్తోంది.

✧ యునిడో యొక్క ప్రాథమిక లక్ష్యం : అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో స్థిరమైన పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడం, వేగవంతం చేయడం.

✧ పేదరికం తగ్గింపు, సమ్మిళిత ప్రపంచీకరణ మరియు పర్యావరణ సుస్థిరత కోసం పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

**యునిడో యొక్క 4 వ్యూహాత్మక ప్రాధాన్యతలు :**

1. భాగస్వామ్య శ్రేయస్సును సృష్టించడం
2. ఆర్థిక పోటీతత్వాన్ని అభివృద్ధి చేయడం
3. పర్యావరణాన్ని రక్షించడం
4. జ్ఞానం మరియు సాంకేతికత బదిలీ కోసం భాగస్వామ్యాలను ప్రోత్సహించడం.

**జి-4 :** జి-4 అనేది ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం ప్రయత్నిస్తున్న బ్రెజిల్, జర్మనీ, భారతదేశం మరియు జపాన్ దేశాల సమూహం.

✧ జి-4 2004లో సృష్టించబడినది.

✧ జి-4 ప్రాథమిక లక్ష్యం : భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం కోసం జి-4 దేశాలు ఒకదానికొకటి మద్దతును ప్రకటించుకోవడం, భద్రతా మండలి సంస్కరణలను ప్రోత్సహించడం.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఏ సంవత్సరంలో స్థాపించబడినది?**
1. 1946 బి. 1976
సి. 1986 డి. 1966
జవాబు : డి

**2. యునిడో ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉన్నది?**
ఎ. న్యూయార్క్ (యుఎస్ఏ)
బి. వియన్నా (ఆస్ట్రియా)
సి. జెనీవా (స్విట్జర్లాండ్) డి. రోమ్ (ఇటలీ)
జవాబు : బి

**3. యునిడో యొక్క ప్రాథమిక లక్ష్యం**
ఎ. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో స్థిరమైన పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించడం
బి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వాణిజ్యాన్ని ప్రోత్సహించడం
సి. వెనుకబడిన దేశాలలో ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేయడం
డి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించడం
జవాబు : ఎ

**4. యునిడో అనేది ఏ సంస్థకు చెందిన ప్రత్యేక ఏజెన్సీ**
ఎ. డబ్ల్యుటిఓ బి. యుఎన్‌సిటిఎడి
సి. యుఎన్ డి. యుఎన్‌డిపి
జవాబు : సి

**5. ఈ క్రింది వానిలో ఏ దేశానికి యునిడోలో సభ్యత్వం లేదు?**
ఎ. యుఎస్ఏ బి. కెనడా
సి. చైనా డి. జపాన్
జవాబు : బి

**6. యునిడో యొక్క పూర్తిరూపం ఏమిటి?**
ఎ. ఐక్యరాజ్య సమితి పారిశ్రామికాభివృద్ధి సంస్థ
బి. ఐక్యరాజ్యసమితి పారిశ్రామికీకరణ మరియు అభివృద్ధి సంస్థ
సి. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ
డి. ఐక్యరాజ్యసమితి వైజ్ఞానిక, శాస్త్రీయ సాంస్కృతిక సంస్థ
జవాబు : ఎ

**7. యునిడో ప్రస్తుత డైరెక్టర్ జనరల్ ఎవరు?**
ఎ. గెర్డ్ ముల్లర్ బి. అచిమ్ స్టెయినర్
సి. ఇంగర్ అండర్సన్ డి. ఆంటోనియో గుటెరిస్
జవాబు : ఎ

**8. స్థిరమైన పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో యునిడో యొక్క ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ ఏది?**
ఎ. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్
బి. వాతావరణ మార్పుపై ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్
సి. గ్రీన్ ఎకానమీకి సంబంధించి భాగస్వామ్యం
డి. వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్
జవాబు : సి

**9. జి-4 నేషన్ గ్రూప్‌కి సంబంధించి క్రింది స్టేట్‌మెంట్‌లను పరిగణించండి?**
1. జి-4 దేశాలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సీట్ల కోసం ఒకదానికొకటి మద్దతు ఇచ్చే నాలుగు దేశాలు.
2. భారతదేశం, జపాన్, బ్రెజిల్ మరియు దక్షిణాఫ్రికాలతో కూడిన జి-4 దేశాలు
పై స్టేట్‌మెంట్‌లలో సరైనది కానిది గుర్తించుము.
ఎ. 1 మాత్రమే బి. 2 మాత్రమే
సి. రెండూ డి. ఏదీ కాదు
జవాబు : బి

**10. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఈ క్రింది దేశాలలో ఒకటి కాదు.**
ఎ. జర్మనీ బి. చైనా
సి. రష్యా డి. ఫ్రాన్స్
జవాబు : ఎ

✧ వివరణ : ఐక్యరాజ్యసమితిలో భద్రతా మండలి ఒక ముఖ్యమైన భాగము. ఇందులో 15 సభ్యదేశాలు ఉన్నాయి. వీరిలో ఐదుగురు శాశ్వత సభ్యులు కాగా మిగిలిన 10 మంది సభ్యులు ప్రతి రెండు సంవత్సరాలకొకసారి ఎన్నుకోబడతారు. ఐదు శాశ్వత సభ్య దేశాలు : చైనా, ఫ్రాన్స్, అమెరికా, రష్యా మరియు బ్రిటన్. ఈ ఐదు దేశాలకు వీటో అధికారం కలదు. జి-4లో సభ్యునిగా, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత స్థానం కోసం భారతదేశం ప్రయత్నిస్తోంది. ఈ విషయంలో యునైటెడ్ కింగ్‌డమ్ మరియు ఫ్రాన్స్ భారత దేశానికి మద్దతునిస్తున్నాయి.

**11. యుఎన్ఓ గురించి కింది ప్రకటనలను పరిగణించండి.**
ఎ. జనరల్ అసెంబ్లీ, భద్రతా మండలిలో శాశ్వత సభ్యులను ఎన్నుకొంటుంది.
బి. భద్రతా మండలి అధ్యక్ష పదవి ప్రతినెలా మారుతుంది.
సి. కాఫీ క్లబ్ అనేది ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సీట్ల విస్తరణను వ్యతిరేకిస్తున్న దేశాల సమూహం.
డి. ఐక్యరాజ్యసమితి బడ్జెట్, ఆర్థిక పరిమాణం, సభ్యదేశాల రుణపరిస్థితిని పరిగణనలోనికి తీసుకుంటుంది.
పై స్టేట్‌మెంట్‌లలో సరైనది గుర్తించుము.
1. ఎ,బి మరియు సి 2. సి మరియు డి
3. బి,సి మరియు డి 4. ఎ,బి, సి, డి
జవాబు : 4

✧ వివరణ :జనరల్ అసెంబ్లీ భద్రతా మండలిలో శాశ్వత సభ్యులను ఎన్నుకుంటుంది. యుఎన్ - బడ్జెట్-ఐక్యరాజ్యసమితి దాని సభ్యదేశాలచే నిర్ధంధ మరియు స్వచ్ఛంద విరాళాల ద్వారా నిధులు సమకూరుస్తుంది. భద్రతా మండలి అధ్యక్ష పదవి ప్రతినెలా ఆంగ్లపదజాలం ఆధారంగా తిరుగుతూ ఉంటుంది.

✧ ఏకాభిప్రాయం కోసం ఐక్యత (కాఫీ క్లబ్): ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం కొన్ని దేశాలు దరఖాస్తు చేస్తాయి. ఇటలీ నాయకత్వంలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సీట్ల విస్తరణను వ్యతిరేకిస్తున్న దేశాల సమూహమే కాఫీ క్లబ్ దేశాలు అంటారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JANUARY

(గత వారం తరువాయి...)

**86. ఇటీవల వార్తల్లో నిలిచిన చందక-దంపరా వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**
ఎ. ఒడిషా బి. ఛత్తీస్‌ఘడ్
సి. జార్ఖండ్ డి. మధ్యప్రదేశ్

**87. గ్రీన్ రూమ్స్, ఇటీవల వార్తల్లో ఏ దేశంతో సంబంధం కలిగి ఉన్నాయి?**
ఎ. రష్యా బి. ఇజ్రాయిల్
సి. ఉక్రెయిన్ డి. ఇరాన్

**88. ఇమొబిలిటి సిమ్యులేషన్ ల్యాబ్‌ను స్థాపించడానికి అల్టెయిర్తో ఇటీవల ఏ ఐఐటి సహకరించింది?**
ఎ. ఐఐటి బాంబే బి. ఐఐటి మద్రాస్
సి. ఐఐటి కాన్పూర్ డి. ఐఐటి రూర్కీ

**89. ఏ సంస్థ వార్షిక విద్యా స్థితి నివేదిక (అసర్)ని విడుదల చేస్తుంది?**
ఎ. ఎన్‌జిఓ ప్రథమ్ ఫౌండేషన్
బి. యునిసెఫ్
సి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
డి. ప్రపంచ బ్యాంకు

**90. శరీరంలోని ఏ అవయవం క్రోన్'స్ వ్యాధి ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతుంది. ఒక రకమైన ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి (ఐబిడి)?**
ఎ. కిడ్నీ బి. గుండె
సి. ఊపిరితిత్తులు డి. చిన్న ప్రేగులు

**91. ఇటీవల వార్తల్లో నిలిచిన సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (యస్ఎఫ్ఐఓ)తో సంబంధం ఉన్న కేంద్ర మంత్రిత్వ శాఖ ఏది?**
ఎ. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
బి. రక్షణ మంత్రిత్వ శాఖ
సి. ఆర్థిక మంత్రిత్వ శాఖ
డి. వాణిజ్య & పరిశ్రమల మంత్రిత్వ శాఖ

**92. తమిళ నవల నాంతన్ ఔరంగజేబ్ (ఔరంగజేబుతో సంభాషణలు) రచయిత ఎవరు?**
ఎ. చారు నివేదిత బి. అమితవ్ ఘోష్
సి. నందిని కృష డి. కిరణ్ దేశాయ్

**93. తోమాహాక్ క్షిపణులను కొనుగోలు చేసేందుకు అమెరికాతో ఇటీవల ఏ దేశం ఒప్పందం కుదుర్చుకుంది?**
ఎ. ఇరాన్ బి. భారతదేశం
సి. చైనా డి. జపాన్

**94. ఇటీవల, విద్యా పరివర్తన కోసం 'మై స్కూల్ - మై ప్రైడ్' ప్రచారాన్ని ఏ రాష్ట్రం ప్రారంభించింది?**
ఎ. హిమాచల్ ప్రదేశ్ బి. మధ్యప్రదేశ్
సి. ఉత్తరప్రదేశ్ డి. హర్యానా

**95. ఇటీవల వార్తల్లో కనిపించే సుల్తాన్పూర్ పక్షుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**
ఎ. ఉత్తర ప్రదేశ్ బి. హర్యానా
సి. పంజాబ్ డి. సిక్కిం

**96. ఇటీవల వార్తల్లో నిలిచిన గ్రీన్ హైడ్రోజన్ ట్రాన్సిషన్ (సైట్) కార్యక్రమం కోసం వ్యూహాత్మక జోక్యాల ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**
ఎ. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్స హించడం
బి. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి
సి. అణుశక్తి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం
డి. కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం

**97. ఇటీవల వార్తల్లో కనిపించిన గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ ఐయుసిఎన్ స్థితి ఏమిటి?**
ఎ. తీవ్రంగా ప్రమాదంలో ఉంది
బి. ప్రమాదంలో ఉంది సి. దుర్బలమైనది
డి. తక్కువ ఆందోళన

**98. 19వ నాన్ అలైన్డ్ మూవ్మెంట్ సమ్మిట్ ఎక్కడ జరిగింది?**
ఎ. బ్రెజిల్ బి. ఢిల్లీ
సి. కంపాలా డి. ఘనా

**99. ఇటీవల వార్తల్లో ఉన్న బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ & డెవలప్మెంట్ (బిపిఆర్‌డి), ఏ మంత్రిత్వ శాఖ పరిధిలోకి వస్తుంది?**
ఎ. హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
బి. రక్షణ మంత్రిత్వ శాఖ
సి. ఆర్థిక మంత్రిత్వ శాఖ
డి. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

**100. కింది వాటిలో ఆరావళి శ్రేణిలో ఎత్తైన ప్రదేశం ఏది?**
ఎ. గురుశిఖర్ బి. జారోల్
సి. అచల్గర్ డి. గోగుండా

**101. ఇటీవల వార్తల్లో చూసిన 'ఆండ్రోగ్రాఫిస్ థెనియోన్సిస్' అంటే ఏమిటి?**
ఎ. ఒక మొక్క బి. పువ్వు
సి. బాక్టీరియా డి. ఫంగస్

**102. ప్రతి సంవత్సరం పరాక్రమ్ దివస్ ఎప్పుడు జరుపుకుంటారు?**
ఎ. 22 జనవరి బి. 21 జనవరి
సి. 23 జనవరి డి. 25 జనవరి

**103. ఇటీవల, భారతదేశంలోని అతిపెద్ద పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్ (ఇన్విట్)లో ఏ ప్రపంచ ఆర్థిక సంస్థ యాంకర్ ఇన్వెస్టర్ గా మారింది?**
ఎ. యూరోపియన్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్
బి. ప్రపంచ బ్యాంకు
సి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్)
డి. ఆసియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బ్యాంక్ (ఎఐఐబి)




**104. హమారా సంవిధాన్, హమారా సమ్మాన్ ప్రచారం ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ మంత్రిత్వ శాఖకు సంబంధించినది?**
ఎ. చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ
బి. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ
సి. ఆర్థిక మంత్రిత్వ శాఖ
డి. వాణిజ్య & పరిశ్రమల మంత్రిత్వ శాఖ

**105. ఇటీవల, సంస్థాగత విభాగంలో సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్-2024 కోసం ఏ సంస్థ ఎంపిక చేయబడింది?**
ఎ. 60 పారాచూట్ ఫీల్డ్ హాస్పిటల్, యుపి
బి. 30 పారాచూట్ ఫీల్డ్ హాస్పిటల్, యుపి
సి. కెజిఎమ్‌యు, లక్నో
డి. ఎఐఐఎమ్ఎస్, ఢిల్లీ

**106. ఇటీవల వార్తల్లో చూసిన బసు తీర్పు కింది వాటిలో దేనికి సంబంధించినది?**
ఎ. పోలీసు కస్టడీలో ఉన్న వ్యక్తుల హక్కులు మరియు గౌరవాన్ని రక్షించండి
బి. మైనారిటీల ప్రయోజనాలను పరిరక్షణ
సి. బాల కార్మికులు
డి. లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా రక్షణ

**107. భారత వైమానిక దళం నిర్వహించిన ఎక్సర్సైజ్ డెజర్ట్ నైట్లో ఏ రెండు దేశాలు పాల్గొన్నాయి?**
ఎ. ఈజిప్ట్ మరియు సూడాన్
బి. ఫ్రాన్స్ మరియు యుఎఇ
సి. ఫ్రాన్స్ మరియు రష్యా
డి. యుఎఇ మరియు ఈజిప్టు

**108. ఇటీవల మిడతల ముప్పును ఎదుర్కోవటానికి భారతదేశం 40,000 లీటర్ల మలాథియాన్ని ఏ దేశానికి పంపింది?**
ఎ. ఆఫ్ఘనిస్తాన్ బి. పాకిస్తాన్
సి. నేపాల్ డి. భూటాన్

**109. 42 రోజుల మహామండల ఉత్సవాలను ఎక్కడ ప్రారంభించారు?**
ఎ. హర్యానా బి. ఛత్తీస్‌ఘడ్
సి. ఉత్తరప్రదేశ్ డి. రాజస్థాన్

**110. రెట్బా సరస్సును సాధారణంగా 'పింక్ లేక్' అని ఎందుకు పిలుస్తారు?**
ఎ. ఫ్లెమింగోల ఉనికి
బి. హలోఫిలిక్ ఆకుపచ్చ ఆల్గే యొక్క సమృద్ధి
సి. నీటిలో అధిక ఐరన్ కంటెంట్
డి. పరిసర ప్రకృతి దృశ్యం యొక్క ప్రతిబింబం

**111. ఒకప్పుడు సంస్కృతాన్ని వ్రాయడానికి ఉపయోగించే గ్రంథ లిపి ప్రధానంగా ఏ భారతీయ రాష్ట్రం నుండి వచ్చింది?**
ఎ. తమిళనాడు బి. కేరళ
సి. ఆంధ్రప్రదేశ్ డి. కర్ణాటక

**112. ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?**
ఎ. 24 జనవరి బి. 25 జనవరి
సి. 26 జనవరి డి. 15 జనవరి

**113. ఇటీవల వార్తల్లో కనిపించిన వాండరింగ్ ఆల్బాట్రోసెస్, ఐయుసిఎన్ స్థితి ఏమిటి?**
ఎ. ప్రమాదంలో ఉంది
బి. బెదిరింపు సమీపంలో సి. దుర్బలమైనది
డి. తీవ్రంగా ప్రమాదంలో ఉంది.

**114. ఇటీవల వార్తల్లో కనిపించే డిసీజ్ ఎక్స్ కింది వాటిలో దేనికి సంబంధించినది?**
ఎ. భవిష్యత్ మహమ్మారి కోసం ఊహాజనిత వ్యాధికారకం
బి. ఫంగల్ వ్యాధి సి. మొక్కల వ్యాధి
డి. జన్యు వ్యాధి

**115. కోరోవర్.ఎఐ ఇటీవల భారతదేశంలో ప్రవేశపెట్టిన మొదటి పెద్ద భాషా మోడల్ పేరు ఏమిటి?**
ఎ. రోపర్ జిపిటి బి. ఆటో జిపిటి
సి. చాట్ జిపిటి డి. భారత్ జిపిటి

**116. పంచాయితీ రాజ్ సంస్థల ఫైనాన్స్ (పిఆర్ఐలు) నివేదిక, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఏ సంస్థ విడుదల చేసింది?**
ఎ. ఆర్‌బిఐ బి. యస్‌బిఐ
సి. నాబార్డ్ డి. ఐడిబిఐ

**117. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ యస్‌యు) యొక్క 44వ ఆల్ ఇండియా క్రిమినాలజీ కాన్ఫరెన్స్ ఎక్కడ జరిగింది?**
ఎ. జైపూర్ బి. గాంధీనగర్
సి. లక్నో డి. ఇండోర్

**118. ఇటీవల, భారతదేశం ఏ దేశాన్ని అధిగమించి ప్రపంచవ్యాప్తంగా నాల్గవ అతిపెద్ద ఈక్విటీ మార్కెట్గా అవతరించింది?**
ఎ. హాంగ్‌కాంగ్ బి. సింగపూర్
సి. శ్రీలంక డి. ఆస్ట్రేలియా

**119. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) ఏ మంత్రిత్వ శాఖ క్రింద వస్తుంది?**
ఎ. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
బి. రక్షణ మంత్రిత్వ శాఖ
సి. హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
డి. విద్యుత్ మంత్రిత్వ శాఖ

**120. ఇటీవల వార్తల్లో కనిపించే జోంబీ వైరస్, కింది వాటిలో దేనికి సంబంధించినది?**
ఎ. పురాతన వైరస్లు ఆర్కిటిక్ శాశ్వత మంచులో స్తంభింపచేస్తాయి.
బి. అంతరిక్షంలో వైరస్ కనుగొనబడింది.
సి. వ్యాధి ఎక్స్ డి. కోవిడ్ 19

**121. ఇటీవల వార్తల్లో చూసిన చక్రవర్తి పెంగ్విన్ల ప్రాథమిక నివాసం ఏమిటి?**
ఎ. ఉష్ణమండల వర్షారణ్యాలు
బి. ఎడారి ప్రాంతాలు సి. ఆర్కిటిక్ టండ్రా
డి. అంటార్కిటికాలోని మంచు మరియు పరిసర సముద్ర ప్రాంతాలను ప్యాక్ చేయడం

**122. 84వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ ఎక్కడ జరిగింది?**
ఎ. ముంబై బి. భోపాల్
సి. న్యూఢిల్లీ డి. చెన్నై

**123. ఇటీవల వార్తల్లో పేర్కొన్న ఆర్మాడో అంటే ఏమిటి?**
ఎ. ఎలక్ట్రిక్ వాహనం
బి. బాలిస్టిక్ క్షిపణి సి. ఉపగ్రహం
డి. ఆర్మర్డ్ లైట్ స్పెషలిస్ట్ వెహికల్ (ఎఎల్‌యస్‌వి)

**124. భారత సైన్యంలో సుబేదార్ హెూదా పొందిన మొదటి మహిళ ఎవరు?**
ఎ. ప్రీతి రజక్ బి. రాజేశ్వరి కుమారి
సి. మనీషా కీర్ డి. శ్రేయసి సింగ్

**125. వార్తల్లో కనిపించిన మార్కెట్ యాక్సెస్ ఇనీషియేటివ్ స్కీమ్ కింద వాటిలో దేనికి సంబంధించినది?**
ఎ. దిగుమతి ప్రమోషన్ పథకం
బి. ఎగుమతి ప్రమోషన్ పథకం
సి. ఉపాది సంబంధిత పథకం డి. పునరుత్పాదక శక్తి

**126. ఇటీవల వార్తల్లో చూసిన సింగ్చుంగ్ బుగున్ విలేజ్ కమ్యూనిటీ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?**
ఎ. అరుణాచల్ ప్రదేశ్ బి. అస్సాం
సి. మణిపూర్ డి. మిజోరాం

**127. ఇటీవల ఇస్రో ప్రయోగించిన ఇన్సాట్-3డి ఎస్ ఎలాంటి ఉపగ్రహం?**
ఎ. భూస్థిర ఉపగ్రహం బి. వాతావరణ ఉపగ్రహం
సి. కమ్యూనికేషన్ ఉపగ్రహం
డి. భూమి పరిశీలన ఉపగ్రహం

**128. డోగ్రి జానపద నృత్యం, ఇటీవల వార్తల్లో కనిపించింది. ఇది ఏ రాష్ట్రం / యుటికి చెందిన ప్రసిద్ధ జానపద నృత్యం?**
ఎ. అస్సాం బి. జమ్ము
సి. అరుణాచల్ ప్రదేశ్ డి. లక్షద్వీప్

**జవాబులు :** 86)ఎ, 87)సి, 88)బి, 89)ఎ, 90)డి, 91)ఎ, 92)ఎ, 93)డి, 94)ఎ, 95)బి, 96)బి, 97)ఎ, 98)సి, 99)ఎ, 100)ఎ, 101)ఎ, 102)సి, 103)డి, 104)ఎ, 105)ఎ, 106)ఎ, 107)బి, 108)ఎ, 109)సి, 110)బి, 111)ఎ, 112)బి, 113)సి, 114)ఎ, 115)డి, 116)ఎ, 117)బి, 118)ఎ, 119)సి, 120)ఎ, 121)డి, 122)ఎ, 123)డి, 124)ఎ, 125)బి, 126)ఎ, 127)బి, 128)బి



Dr. P. Harish, Director
Perfect Academy,
Hyderabad

# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



### అక్షాంశాలు, రేఖాంశాలు

- భూమికి నమూనా గ్లోబు
- గ్లోబును ఆంగ్లంలో Globe అను ఆంగ్లపదము, Globus (గ్లోబస్) అనే లాటిన్ పదం నుండి వచ్చింది. దీని అర్థం గోళం (స్ఫియర్).
- అక్షాంశాలు, రేఖాంశాలు ఒక క్రమపద్ధతిలో గీయడానికి గ్రీకులకు పట్టిన కాలము 2000 సం.లు.
- 14వ శతాబ్దం వరకు భూమి బల్లపరుపుగా ఉండేదని నావికులు, శాస్త్రవేత్తలు భావించారు.
- 15వ శతాబ్దంలో భూమి గుండ్రంగా ఉందని నావికులు, పండితులు భావించారు.
- 1492లో పురాతన గ్లోబును మొట్టమొదటిసారిగా రూపొందించిన వ్యక్తి మార్టిన్ బెహైమ్
- 1510లో ఆధునిక ఖగోళ గ్లోబును రూపొందించిన వ్యక్తి : టకి-అల్-దిన్ (కాన్‌స్టాంట్ నోపిల్ అబ్జర్వేటరీ ప్రయోగశాల)
- అతుకులు లేని నూతన గ్లోబును జహంగీర్ ఆస్థానంలోని శాస్త్రవేత్తలు రూపొందించారు.

**అక్షాంశాలు** : ఆంగ్లంలో లాటిట్యూడ్ అంటారు.

- లాటిట్యూడ్ అనే ఆంగ్లపదం లాటిట్యుడో అనే లాటిన్ పదము నుండి వచ్చింది.
- దీని అర్థం వెడల్పు, మందం, పరిధి, పరిమాణం
- భూమికి అడ్డంగా గీసిన ఊహారేఖలను అక్షాంశాలుగా పిలుస్తారు.
- మొత్తం అక్షాంశాలు 180+1=181
- అతిపెద్ద అక్షాంశం భూమధ్యరేఖ. అక్షాంశాలు ధృవాల వద్ద బిందువులుగా మారుతాయి.
- భూగోళాన్ని రెండు సమభాగాలుగా వేరుచేసే ప్రధాన అక్షాంశం - భూమధ్యరేఖ.
- భూమధ్యరేఖకు ఉత్తరంగా ఉండే అర్ధభాగాన్ని ఉత్తరార్ధగోళం (నార్త్ హెమీస్ఫియర్)
- భూమధ్యరేఖకు దక్షిణంగా ఉండే అర్ధభాగాన్ని దక్షిణార్ధగోళం-(సౌత్ హెమీస్ఫియర్) అని పిలుస్తారు.
- వీటిని సమాంతర రేఖలు, సంపూర్ణవృత్తాలుగా పిలుస్తారు.
- అక్షాంశాలు, భూమధ్యరేఖ నుండి ధృవాల వద్ద బిందువులుగా మారుతాయి.
- $0^0$ అక్షాంశం - భూమధ్యరేఖ (ఈక్వేటర్)
- $23^0$ 1/2 ఉత్తర అక్షాంశం - కర్కట రేఖ
- $66^0$ 1/2 ఉత్తర అక్షాంశం - ఆర్కిటిక్ వలయం
- $90^0$ ఉత్తర అక్షాంశం - ఉత్తరధృవం
- $23^0$ 1/2 దక్షిణ అక్షాంశం - మకర రేఖ
- $66^0$ 1/2 దక్షిణ అక్షాంశం - అంటార్కిటిక్ వలయం
- $90^0$ దక్షిణ అక్షాంశం - దక్షిణ ధృవం.
- అక్షాంశాల ద్వారా ఒక ప్రదేశం యొక్క ఉనికి, ఉష్ణోగ్రతలు తెలుసుకోవచ్చు.

**రేఖాంశాలు** : వీటని ఆంగ్లంలో లాంగిట్యూడ్స్ అంటారు.

- లాంగిట్యూడ్ అనే ఆంగ్లపదం లాంగిట్యూడ్ అనే లాటిన్ పదం నుండి వచ్చింది. దీని అర్థం పొడవు, నిడువు.
- భూమికి నిలువుగా గీసిన ఊహారేఖలను రేఖాంశాలుగా పిలుస్తారు.
- రేఖాంశాలు ధృవాల వద్ద ఖండించుకుంటాయి.
- వీటిని మధ్యాహ్న రేఖలు, అర్ధవృత్తాలుగా పిలుస్తారు.
- 0 రేఖాంశం గ్రీనిచ్ రేఖాంశం
- మొత్తం రేఖాంశాలు : $179^0+0^0$ రేఖాంశం$+180^0$ తూర్పు-పడమర రేఖాంశం (360)
- తూర్పు రేఖాంశాలు (179) : $0^0$ రేఖాంశానికి తూర్పున ఉంటాయి. పూర్వార్ధ గోళంగా పిలుస్తారు.
- పశ్చిమ రేఖాంశాలు (179) : $0^0$ రేఖాంశానికి పశ్చిమాన ఉంటాయి. పశ్చిమార్ధగోళంగా పిలుస్తారు.
- $180^0$ తూర్పు-పశ్చిమ రేఖాంశాన్ని అంతర్జాతీయ దిన రేఖగా పిలుస్తారు. (ఆంటి మెరిడియన్)
- సూర్యుడు $1^0$ రేఖాంశ భాగాలను దాటడానికి పట్టే సమయం 4 ని॥లు.
- ప్రపంచవ్యాప్తంగా ప్రతి 15 రేఖాంశాలకు ఒక కాలమండలం చొప్పున భూగోళంపై 24 కాలమండలాలను గుర్తించారు.
- రెండు అక్షాంశాలు, రెండు రేఖాంశాలకు మధ్య గల ప్రాంతాన్ని గ్రిడ్ అంటారు.
- ఉత్తర ధృవాన్ని, దక్షిణ ధృవాన్ని ఖండిస్తూ భూ నాభి గుండా గీసిన ఊహారేఖలను రేఖాంశాలు అంటారు.
- రేఖాంశాల ద్వారా ఒక ప్రదేశం యొక్క కాలాన్ని తెలుసుకోవచ్చు.

ప్రాబ్లమ్స్ : (రూల్స్) :

1) తూర్పుగా ప్రయాణిస్తూ ఉంటే సమయాన్ని కలపాలి.
2) పశ్చిమంగా ప్రయాణిస్తూ ఉంటే సమయాన్ని తీసివేయాలి.
3) రెండు వేరువేరు రేఖాంశాలలో సమయాలను ఇచ్చినపుడు రేఖాంశాలను కలపాలి.
4) ఒకే రేఖాంశంలో సమయాలను ఇచ్చినపుడు రేఖాంశాలను తీసివేయాలి.
5) ఇచ్చిన సమయం, వచ్చిన సమయం కంటే తక్కువగా ఉంటే ఇచ్చిన సమయానికి 12 గంటలు కలపాలి.

**ఉదాహరణ :**

1. ఒక వ్యక్తి $75^0$ పశ్చిమ రేఖాంశం వద్ద ప్రయాణించే నాటికి ఉండే స్థానిక కాలమానం 6 గం. 45ని॥లు ఎ.ఎమ్. అయితే ఆ వ్యక్తి $75^0$ తూర్పు రేఖాంశం వద్దకు చేరే నాటికి ఉండే సమయం ఎంత?




## అక్షాంశాలు, రేఖాంశాలు

$75^0$ ప$+75^0$ తూ$= 150^0$ (కలపాలి రెండు వేర్వేరు రేఖాంశాలు)

$150^0\times4=60^0$ ని॥లు. $60^0/6^0=10$ గం.లు

6గం. 45 ని. + 10 గం. = 16 గం 45 ని.లు = 4.45 పి.ఎమ్.

2) ఒక వ్యక్తి $45^0$ పశ్చిమ రేఖాంశం వద్ద ప్రయాణించే నాటికి ఉండే స్థానిక కాలమానం 2.38 పి.ఎమ్. ఆ వ్యక్తి $70^0$ తూర్పు రేఖాంశం వద్దకు చేరే నాటికి ఉండే స్థానిక సమయం ఎంత?

$45^0+70^0=115^0$

$115^0\times4=46^0$, $46^0/6^0$ = 7.40ని.లు

2గం.38ని॥లు+7గం. 40 ని.లు = 9గం. 78ని.లు

10గం. 18ని.లు పి.ఎమ్.

3) ఒక వ్యక్తి $39^0$ పశ్చిమ రేఖాంశం వద్ద ప్రయాణించే నాటికి ఉండే స్థానిక కాలమానం 3.56 ని॥లు ఎ.ఎమ్. ఆ వ్యక్తి $46^0$ తూర్పు రేఖాంశం వద్దకు చేరే నాటికి ఉండే స్థానిక సమయం ఎంత?

$39^0+46^0=85^0$, $85^0\times4=34^0$, $34^0/6^0$=5గం. 40ని॥లు.

3గం.56ని॥లు+5గం.40ని॥లు=8గం. 96ని॥లు

జవాబు : 9గం. 36ని॥లు ఎ.ఎమ్.

4) ఒక వ్యక్తి $75^0$ తూర్పు రేఖాంశం వద్ద ప్రయాణించే నాటికి ఉండే స్థానిక కాలమానం 4గం.45ని॥లు. ఆ వ్యక్తి $75^0$ పశ్చిమ రేఖాంశం వద్దకు చేరే నాటికి స్థానికసమయం ?

$75^0+75^0=150^0$, $150^0\times4=60^0$, $60^0/6^0$=10గం.

10గం.00ని॥ - 4గం. 45ని॥లు=5గం. 15 ని॥లు.

ఇచ్చిన సమయానికి 12గం. కలపాలి.

4.45ని॥ +12.00=6.45 ని॥ ఎ.ఎమ్.

5) $42^0$ తూర్పు రేఖాంశం వద్ద ఒక వ్యక్తి ప్రయాణించే నాటికి ఉండే స్థానిక సమయం గం.11-50ని॥ ఎ.ఎమ్. ఆ వ్యక్తి 240 పశ్చిమ రేఖాంశం వద్దకు చేరే నాటికి ఉండే సమయం ఎంత?

$42^0+24^0=66^0$, $66^0\times4=264$, $264/6^0$=4గం.24ని॥లు.

11-50 +4.24=7.26 ఎ.ఎమ్.

6) ఒక వ్యక్తి $60^0$ తూర్పు రేఖాంశం వద్ద ఉపయోగించే నాటికి స్థానిక సమయం 5.40ని॥లు. పి.ఎమ్. ఆ వ్యక్తి $75^0$ పశ్చిమ రేఖాంశం వద్దకు చేరే నాటికి సమయం ?

$60^0+75^0=135^0$, $135^0\times4=54^0$, $54^0/6^0$=9-00.

5.40 +12.00=17.40

17-40 +9-00=8.40 ఎ.ఎమ్.

7) ఒక వ్యక్తి $55^0$ తూర్పు రేఖాంశం వద్ద ప్రయాణించే నాటికి సమయం 6.50 పి.ఎమ్. ఆ వ్యక్తి $130^0$ తూర్పు రేఖాంశం వద్ద చేరే నాటికి సమయం ?

$130^0-55^0=75^0$, $75^0\times4=300$, 300/60=5 గం.లు

6-50 పి.ఎమ్.+5-00=11-50పి.ఎమ్.

8) ఒక వ్యక్తి $135^0$ తూర్పు రేఖాంశం వద్ద ప్రయాణించే నాటికి సమయం 2.30 పి.ఎమ్. ఆ వ్యక్తి $20^0$ తూర్పు రేఖాంశం చేరే నాటికిసమయం ఎంత?

$135^0$ $+20^0=115^0$, $115^0\times4=460$, 460/60=7 గం. 40ని॥లు.

$20^0$ నుండి $135^0$ (ఎడమవైపుకు ప్రయాణిస్తున్నాడు కావున సమయాన్ని తీసివేయాలి)

14.30 - 7.40=6.50

13.90 - 7.40=6.50 ఎ.ఎమ్.

9) $15^0$ పశ్చిమ రేఖాంశం ఒక వ్యక్తి ప్రయాణించే నాటికి ఉండే స్థానిక సమయం 4.55 ఎ.ఎమ్. ఆ వ్యక్తి $90^0$ పశ్చిమ రేఖాంశం వద్దకు చేరే నాటికి ఉండే సమయం ఎంత?

$90^0-15^0=75^0$, $75^0\times4=300$ని॥లు.

300/60=5గం.16.55 - 5.00=11.55 పి.ఎమ్.

**1. గ్రీనిచ్ రేఖాంశం నుండి తూర్పుగా పయనిస్తే ప్రతి 15 డిగ్రీలకు?**

1. ఒక గంట కాలం ముందుకు జరుగుతుంది
2. 2 గంటల కాలం ముందుకు జరుగుతుంది
3. ఒక గంట కాలం వెనుకకు జరుగుతుంది
4. 2 గంటల కాలం వెనుకకు జరుగుతుంది.

**2. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) : రేఖాంశాలనే మధ్యాహ్న రేఖలు అని పిలుస్తారు.

కారణం (ఆర్) : ఒక రేఖాంశంపై ఉన్న అన్ని ప్రదేశాలలో ఒకేసారి మిట్టమధ్యాహ్నం అవుతుంది.

1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే కాని (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

**3. క్రింది వానిలో దేనిని అంతర్జాతీయ దినరేఖ అని పిలుస్తారు.**

1. $0^0$ అక్షాంశం 2. 180 డిగ్రీల రేఖాంశము
3. కర్కట రేఖ 4. మకర రేఖ

**4. క్రింది వానిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. 0 అక్షాంశము | ఎ.కర్కట రేఖ |
| 2. 23 1/2 ఉత్తర అక్షాంశం | బి. భూమధ్యరేఖ |
| 3. 23 1/2 దక్షిణ అక్షాంశం | సి. గ్రీన్‌విచ్ |
| 4. 0 రేఖాంశము | డి. మకర రేఖ |

1. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-బి, 3-డి, 4-ఎ

**5. 82 1/2 తూర్పు ప్రామాణిక రేఖాంశం క్రింది వానిలో ఏ దేశం గుండా ప్రయాణం చేయడం లేదు?**

1. ఇండియా-శ్రీలంక 2. ఇండియా-నేపాల్
3. శ్రీలంక-నేపాల్ 4. మయన్మార్-భూటాన్

**6. అక్షాంశాల వలన మనకు తెలిసేది?**

1. వివిధ ప్రాంతాల కాల వ్యత్యాసం
2. వర్షాలు కురిసే నెలలు3. ఒక ప్రదేశ శీతోష్ణస్థితి
4. ఒక ప్రదేశంలోని పంటలు

**7. గ్రీనిచ్ రేఖాంశం నుండి పశ్చిమంగా పయనిస్తే ప్రతి 15 డిగ్రీలకు?**

1. ఒక గంట కాలం ముందుకు జరుగుతుంది.
2. ఒక గంట కాలం వెనకకు జరుగుతుంది.
3. రెండు గంటల కాలం వెనుకకు జరుగుతుంది
4. రెండు గంటల కాలం ముందుకు జరుగుతుంది.

**8. క్రింది వానిలో సరియైన అంశాలను గుర్తించండి.**

ఎ. మొత్తం అక్షాంశాలు 181 ఉంటాయి.

బి. ఒక అక్షాంశానికి మరియొక అక్షాంశానికి 1డిగ్రీ దూరం ఉంటుంది.

సి. అక్షాంశాలనే సమాంతర రేఖలు అని కూడా పిలుస్తారు.

డి. భూమధ్య రేఖను గ్రేట్ సర్కిల్ అని పిలుస్తారు.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**9. గ్రీనిచ్ రేఖాంశం క్రింది వానిలో దేనిగుండా ప్రయాణం చేస్తుంది?**

ఎ. గ్రీనిచ్ పట్టణం బి. థేమ్స్ నది తీరాన
సి. లండన్ పట్టణం డి. ఈజిప్టు దేశం

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**10. క్రింది వాటిని పరిశీలింపుము.**

ప్రతిపాదన (ఎ) : గ్రేట్ సర్కిల్‌గా భూమధ్యరేఖను పిలుస్తారు.

కారణం (ఆర్) : ప్రపంచంలోని వాయు మార్గాలన్ని గ్రేట్ సర్కిల్ ఆధారంగా భూమి చుట్టుకొలత వెంబడి నిర్ధారించబడి ఉంటాయి.

1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాదు (ఆర్) నిజమైనది.
4. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.

**జవాబులు** : 1)1, 2)3, 3)2, 4)1, 5)4, 6)3, 7)2, 8)4, 9)3, 10)1



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఆగస్టు 5 - ఆగస్టు 11**

- బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్‌ల వివాదం హింసాత్మకంగా మారడంతో ఆ ఆదేశ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేశారు. బంగ్లాదేశ్ పార్లమెంట్ రద్దైంది.
- బంగ్లాదేశ్ జైలులో ఉన్న ఆ దేశ మాజీ ప్రధాని, ప్రతిపక్ష నేత ఖలీదా జియాను విడుదల చేయాలని దేశాధ్యక్షుడు మొహమ్మద్ షాహబుద్దిన్ ఆదేశించారు.
- ఆఫ్రికా దేశాలను మంకీపాక్స్ వ్యాధి వణికిస్తున్నది. ఇప్పటివరకు 15 ఆఫ్రికా దేశాలకు వ్యాపించిన ఈ వ్యాధి కారణంగా 500 మంది మరణించగా, 15 వేల మంది దీని బారిన పడ్డారు. వేగంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందడంపై డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ టెడ్రాస్ అథనామ్ ఆందోళన వ్యక్తం చేశారు.
- యూట్యూబ్ మాజీ సీఈవో సుసాన్ వోజ్కికీ కన్నుమూశారు.
- బంగ్లాదేశ్ బ్యాంక్ గవర్నర్ అబ్దుర్ రౌఫ్ తాలూక్దార్ రాజీనామా చేశారు.
- నిరసనకారులు, విద్యార్థులు, న్యాయవాదులు సుప్రీం కోర్టు ప్రాంగణంలోకి చేరి ప్రధాన న్యాయమూర్తి రాజీనామా చేయాలని హెచ్చరించటంతో బంగ్లాదేశ్ చీఫ్ జస్టిస్ ఒబైదుల్ హసన్ రాజీనామా చేశారు.
- బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఖండించారు.
- బాలికల కనీస వివాహ వయసును 18 నుంచి 9 ఏళ్లకు తగ్గిస్తూ ఇరాక్ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టింది.
- బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వయిజర్‌గా నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ ప్రమాణ స్వీకారం చేశారు.
- అమెరికా జాతీయ పక్షిగా 'బాల్డ్ ఈగల్'ను గుర్తిస్తూ ఆ దేశ సెనెట్ కీలక నిర్ణయం తీసుకుంది.
- డెమొక్రటిక్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా మిన్నెసోటా గవర్నర్ టిమ్ వాల్జ్‌ను(60) ఆ పార్టీ అధ్యక్ష అభ్యర్థిని కమలా హారిస్ ఎంపిక చేసుకున్నారు.
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో ఉన్న వ్యోమగాములు సునీత విలియమ్స్, బచ్ విల్మర్‌లు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో భూమి మీదికి తిరిగి వస్తారని అమెరికా అంతరిక్ష కేంద్రం నాసా వెల్లడించింది.

## ఒలింపిక్స్ 2024

PARIS 2024

- పారిస్‌లో మూడు వారాలుగా క్రీడా లోకాన్ని అలరించిన ఒలింపిక్స్ ముగిశాయి. ఐరాస గుర్తించిన 200పైగా దేశాలతో పాటు ఒలింపిక్ శరణార్థుల జట్టు (ఐవోసీ) నుంచి మొత్తం 10,500 మంది క్రీడాకారులు పాల్గొన్నరు. తదుపరి ఒలింపిక్స్ (2028)కు లాస్ ఏంజెల్స్ (అమెరికా) ఆతిథ్యమివ్వనుంది. 40 స్వర్ణాలతో మొత్తంగా అమెరికాకు 126 పతకాలు రాగా చైనా 40 స్వర్ణాలతో 91 పతకాలతో రెండో స్థానంలో ఆతిథ్య ఫ్రాన్స్ 53 పతకాలతో ఐదో స్థానంలో నిలిచాయి. ఆరు పతకాలు వచ్చినా స్వర్ణం లేకపోవడంతో భారత్ 71వ స్థానంతో ముగించింది.
- పారిస్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత్ మరోసారి ఆరు పతకాలకే పరిమితమైంది. ఆశించిన విధంగా మెడల్స్ రాకున్నా మన క్రీడాకారుల ఆట మునపటి కంటే మెరుగుపడింది. షూటింగ్‌లో యువ సంచలనం మను భాకర్ రెండు పతకాలు సాధించగా, సరబ్‌జ్యోత్ సింగ్, స్వప్నీల్ కుశాలె వంటి యువ షూటర్లు రాణించారు. ఇక నీరజ్ రజతంతో రికార్డు సృష్టించాడు. హాకీలో వరుసగా రెండోసారి కాంస్యం గెలుచుకుంది.
 రెజ్లింగ్‌లో వినేశ్ ఫోగాట్ 'వంద గ్రాముల' అధిక బరువుతో అనర్హత పొందటం దేశ క్రీడాభిమానులను కలిచివేసింది.






## జాతీయం

**ఆగస్టు 5 - ఆగస్టు 11**

- ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయ్యి, 17 నెలలకు పైగా జైలు జీవితం అనుభవిస్తున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) నేత మనీశ్ సిసోడియా విడుదలయ్యారు.
- స్వాతంత్ర్య దినోత్సవం నుంచి హర్యానాలోని పాఠశాలల్లో 'గుడ్ మార్నింగ్' బదులు 'జై హింద్' చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి టీవీ సోమనాథన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం వీడిన అనంతరం హింసాకాండ కొనసాగుతూనే ఉండటం,అక్కడి హిందువులు, మైనారిటీలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. బంగ్లాదేశ్‌లో నివాసం ఉంటున్న భారతీయులు, హిందువులు, మైనారిటీల భద్రత, సౌకర్యాలకు సంబంధించి అక్కడి హోం మంత్రిత్వ శాఖ అధికారులతో ఈ కమిటీ చర్చలు జరుపనున్నది.
- ఆలయాలు, మఠాలు, ట్రస్టుల రిజిస్ట్రేషన్‌ను బీహార్ ప్రభుత్వం తప్పనిసరి చేసింది.



- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిజి దేశపు అత్యున్నత పౌర పుర స్కారాన్ని అందుకున్నారు.
- ఎలాంటి వాతావరణాన్నైనా తట్టుకోగల, అధిక దిగుబడినిచ్చే 109 రకాల కొత్త వంగడాలను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంపొందించటంలో భాగంగా ఈ విత్తన రకాలను దేశవ్యాప్తంగా రైతులకు అందుబాటు అందుబాటు లోకి తీసుకొస్తున్నట్టు కేంద్ర వ్యవసాయ శాఖ ప్రకటించింది.
- బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య (80) కన్నుమూశారు.
- విదేశాంగ మాజీ మంత్రి కే నట్వర్ సింగ్ (93) కన్నుమూశారు.
- బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన తిరుగుబాటు, అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉన్నదని మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపణలు చేశారు. ఆమె ప్రస్తుతం భారతదేశంలో తలదాచుకొంటున్నారు.
- దేశంలో మొట్టమొదటి 'రైస్ ఎటీఎం'ను ఒడిసా రాష్ట్రం భువనేశ్వర్ (మంచేశ్వర్)లో ప్రారంభించారు.
- మహిళల అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టిందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు, సినీ నటి ఖుష్బూ పేర్కొన్నారు.
- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు 2024 పై సమీక్షించేందుకు లోక్‌సభ నుంచి అధికార, ప్రతిపక్షానికి చెందిన 21 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటైంది.
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుమతిస్తూ రాష్ట్రాలు తమ పరిధిలో వర్గీకరణ చేసుకో వచ్చని తెలిపింది. అదే సమయంలో, ఎస్సీ, ఎస్టీల్లో క్రీమీలేయర్‌ను గుర్తించడానికి ఓ విధానాన్ని నిర్దేశించుకోవాలని, రిజర్వేషన్లలో నిజమైన సమానత్వం సాధించడానికి ఇదే మార్గమని కూడా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో, క్యాబినెట్ సమావేశంలో చర్చించి సుప్రీం కోర్టు సూచించి నట్లు ఎస్సీ, ఎస్టీల్లో క్రీమీ లేయర్‌ను అమలు చేయటం లేదని చెప్పారు.
- బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రతిష్ఠాత్మక ఎయిర్‌పోర్ట్, ఫుడ్, బెవరేజ్‌తోపాటు హాస్పిటాలిటీ కాన్ఫరెన్స్ తదితర విభాగాల్లో ఏడు ప్రతిష్ఠాత్మక అవార్డులు దక్కాయి.

---

# విద్య, ఉద్యోగ సమాచారం



**ఐటీబీపీలో కానిస్టేబుల్ పోస్టులు**

భారత హోం మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ) వివిధ విభాగాల్లో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదలచేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 200 కానిస్టేబుల్ ఖాళీలను భర్తీ చేయనుంది. ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ 10, 2024వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏదైనా గుర్తింపు పొందిన విద్యా సంస్థ నుంచి మెట్రిక్యులేషన్ లేదా 10వ తరగతిలో ఉత్తీర్ణతతో మేసన్/ కార్పెంటర్/ ప్లంబర్/ ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో ఐటీఐలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి. దరఖాస్తుదారుల వయసు సెప్టెంబర్ 10, 2024వ తేదీ నాటికి 18 నుంచి 23 ఏళ్ల మధ్య ఉండాలి. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఆగస్టు 12, 2024 నుంచి ప్రారంభమవుతుంది. సెప్టెబర్ 10, 2024వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష రుసుము కింద యూఆర్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు తప్పనిసరిగా రూ.100 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

**7,951 జూనియర్ ఇంజనీర్ పోస్టులు**

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ 7,951 జూనియర్ ఇంజనీర్ పోస్టులకు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేయడానికి చివరి తేదీ ఆగస్టు 29, 2024. అభ్యర్థులు రైల్వే అధికారిక వెబ్‌సైట్ indianrailways.gov.inని సందర్శించడం ద్వారా ఆన్‌లైన్‌లో ఈ రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తును చేసుకోవచ్చు. వివరాలకు పరీక్ష హెల్ప్‌డెస్క్ నంబర్ 0172 - 2730093 సంప్రదించవచ్చు.

**పీజీఈసెట్ కౌన్సెలింగ్**

తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ తెలంగాణ స్టేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ టెస్ట్ (TG PGECET) 2024 కౌన్సెలింగ్ ప్రక్రియ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించింది. ఈ ఎంట్రెన్స్ టెస్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ pgecetadm.tsche.ac.in ద్వారా కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనవచ్చు.

షెడ్యూల్ ప్రకారం కౌన్సెలింగ్ కోసం ఫస్ట్ రౌండ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగస్టు 9వ తేదీ నాటికి ముగుస్తుంది.



ఇక స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్స్ ఫిజికల్ వేరిఫికేషన్ ఆగష్టు 1వ తేదీ నుంచి 3వ తేదీ మధ్య జరుగనుంది. వేరిఫికేషన్ అనంతరం అర్హులైన అభ్యర్థుల జాబితాలను ఆగష్టు 10వ తేదీన విడుదల చేస్తారు.

కౌన్సెలింగ్ ప్రాసెస్‌లో రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఛాయిస్ ఫిల్లింగ్, సీట్ అలాట్‌మెంట్ దశలు ఉంటాయి. రౌండ్ 1 కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఎంట్రీ విండో ఆగస్టు 12 నుండి 13 వరకు అందుబాటులో ఉంటుంది. అభ్యర్థులు ఆగస్టు 14న వెబ్ ఎంట్రీ ఆప్షన్‌లను ఎడిట్ చేసుకోవచ్చు. సీట్ అలాట్ అయిన అభ్యర్థుల జాబితా ఆగస్టు 17న విడుదల చేస్తారు. రిపోర్టింగ్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రక్రియ ఆగష్టు 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఉంటుంది. కొత్త బ్యాచ్‌కు క్లాస్‌లు ఆగస్టు 31న ప్రారంభమవుతాయి.

**నీట్ యూజీ కౌన్సెలింగ్**

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆంధ్ర, ఎస్వీయూ పరిధిలోని వైద్య, దంత వైద్య కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్స రానికి ఎంబీబీఎస్/బీడీఎస్ కన్వీనర్ కోటా సీట్లతోపాటు తిరుపతి శ్రీపద్మావతి మహిళా వైద్య కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. నీట్ యూజీ-2024 కటాఫ్ మార్కుల కంటే ఎక్కువ వచ్చి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన మెరిట్ ఆర్డర్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఆగస్టు 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. విద్యార్థులకు ఏవైనా సందేహాలు ఉంటే 89787 80501, 79977 10168 నంబర్లు, సాంకేతిక సమస్యలు తలెత్తితే 90007 80707 నంబర్‌కు సంప్రదించాలి. NEET UG కౌన్సెలింగ్ పూర్తి షెడ్యూల్, అధికారిక వెబ్‌సైట్ https://mcc.nic.in ద్వారా చెక్ చేసుకోవచ్చు.

పీజీ వైద్యవిద్య ప్రవేశ ఫీజులు ఖరారు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 విద్యా సంవత్సరంలో ఉన్న ఫీజులపై 15 శాతం అదనంగా పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

**తెలంగాణ సీపీగెట్ 2024 కౌన్సెలింగ్**

తెలంగాణలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఆగస్టు 12వ తేదీ నుంచి మొదటి విడత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. రాష్ట్రవ్యాప్తంగా 44,604 పీజీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.అభ్యర్థులు పూర్తి వివరాలకు https://cpget.tsche.ac.in వెబ్‌సైట్ చూడొచ్చు.

**సీపీగెట్ కౌన్సెలింగ్ 2024 తేదీలు :**

- ఆగస్టు 12వ తేదీ నుంచి మొదటి విడత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇదే తేదీల్లో ధ్రువ పత్రాల పరిశీలన ఉంటుంది.
- ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లకు ఆగస్టు 21వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.
- ఆగస్టు 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవాలి.
- ఆగస్టు 30వ తేదీ వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్‌కు అవకాశం
- సెప్టెంబర్ 4వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు.
- సెప్టెంబర్ 9వ తేదీలోపు ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి.
- సెప్టెంబర్ 15వ తేదీ నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది.